

బోనంతో గోల్నాకలో వైద్యురాలు దీప్తి

బోనం..
తెలంగాణ ప్రాణం

అంబర్‌పేట, ముషీరాబాద్ నియోజకవర్గాల్లో వైభవంగా బోనాల జాతర



శివసత్తుల ఆటలు... పోతురాజుల విన్యాసాలు.. పిల్లల కేరింతలు... పెద్దల మొక్కుల సమర్పణతో అమ్మవారి ఆలయాల వద్ద ఆదివారం ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. ఉదయం నుంచే అమ్మవారికి నైవేద్యం సమర్పించేందుకు మహిళలు బోనమెత్తి డప్పుచ ప్పుళ్ల మధ్య ఆలయాలకు చేరుకున్నారు. భక్తిశ్రద్ధ లతో అమ్మవారికి నైవేద్యం సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. ఆలయాలన్నీ ఈ సందర్భంగా మహిళలతో కిటకిటలాడాయి.

తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు అద్దంపట్టే రీతిలో బోనాల వేడుకలు అంగరంగ వైభవంగా ఉత్సాహభరిత వాతావరణంలో జరిగాయి.

ఎటు చూసినా చిన్నా, పెద్ద తేడా లేకుండా ఆనందోత్సాహాల మధ్య బోనాల వేడుకలు ఘనంగా జరిగింది. ఆలయాల వద్ద కమిటీలు ఈ వేడుకలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు ముమ్మర ఏర్పాట్లు చేయగా పోలీసులు బందోబస్తు నిర్వహించారు. వీధులన్నీ బోనాల పర్వదిన సందడితో కళకళాడాయి.

– అంబర్‌పేట, ముషీరాబాద్ జోన్ బృందం



కాచిగూడలోని నింబోలిఅడ్డ అమ్మవారి ఆలయం వద్ద క్యూలైన్‌లో వేచి ఉన్న భక్తులు



శాంతినగర్‌లొ బోనాల వేడుకల్లో కుటుంబ సమేతంగా ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్



మహంకాళి ఆలయంలో ఎమ్మెల్యే, కార్పొరేటర్ బీ.పద్మావెంకట్‌రెడ్డి



నింబోలిఅడ్డలో ప్రతిష్ఠించిన ఘటాన్ని దర్శించుకుంటున్న కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి



బోనాల వేడుకల్లో బీజేపీ నేత గౌతంరావు



అంబర్‌పేట మహంకాళి ఆలయంలో కేంద్ర మంత్రి జి.కిషన్‌రెడ్డి, ఆలయ కమిటీ సభ్యులు



మహంకాళి ఆలయంలో మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ






కనకాల కట్టమైసమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు చేసిన మంత్రి శ్రీధర్‌బాబు, ఎమ్మెల్యే ముఠాగోపాల్, వి. హనుమంతరావు, ఆలయ కమిటీ సభ్యులు



బోనం ఎత్తుకున్న యువతులు



అచ్చయ్య నగర్‌లో ఎంపీ అనిల్‌కుమార్ యాదవ్




అంబర్‌పేట మహంకాళి ఆలయంలో టీపీసీసీ అధ్యక్షులు మహేశ్‌కుమార్‌గౌడ్, మాజీ ఎంపీ వీహెచ్, కమిటీ సభ్యులు



గోల్నాకలో బోనాల వేడుకల్లో దూసరి లావణ్యశ్రీనివాస్‌గౌడ్



అమ్మవారి బోనాలతో వెళ్తున్న గ్రీన్ రిచ్ రెసిడెన్సీ మహిళలు



నర్సింహబస్తీ మైసమ్మ ఆలయ పూజలో కమిటీ సభ్యులు



ఈడబ్ల్యూఎస్ క్వార్టర్స్‌లో భక్తుల పూజలు



అడిక్‌మెట్‌లో ఎమ్మెల్యే ముఠా గోపాల్ పూజలు



ముషీరాబాద్‌లో.. కాంగ్రెస్ నేతలు గోవింద్, సుదేశ్



నర్సింహబస్తీలో జరిగిన పూజలో కట్టెల సుభాష్



రత్నానగర్‌లో ముత్యాలమ్మ ఆలయంలో భక్తులు



కేంద్రమంత్రి కిషన్‌రెడ్డిని సత్కరిస్తున్న రాజేందర్



జవహర్‌నగర్‌లోని వరాల పోచమ్మ ఆలయంలో ఎంపీ కె.లక్ష్మణ్, కార్పొరేటర్ పావని



గాంధీనగర్‌లో పూజలు చేసిన కార్పొరేటర్ పావనివినయ్‌కుమార్ దంపతులు




నల్లపోచమ్మ ఉప్పలమ్మ దేవాలయం, టీఆర్ఎస్ క్వార్టర్స్‌లలో జరిగిన పూజలో టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ అంజన్‌కుమార్‌యాదవ్



రాంనగర్‌లో.. మాజీ కార్పొరేటర్ బి.శ్రీనివాస్‌రెడ్డి, సిరిగిరి శ్యామ్ తదితరులు

ఆకట్టుకున్న భరతనాట్యం



భరతనాట్యాన్ని ప్రదర్శించిన అనుపమ శ్రీరమణిని సత్కరిస్తున్న దృశ్యం

సుందరయ్య విజ్ఞాన కేంద్రం: రూపేష్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఆర్ట్స్ ఆధ్వర్యంలో ఆదివారం సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో అనుపమ శ్రీ రమణి చివుకుల ప్రదర్శించిన భరతనాట్యం ఆకట్టుకునేలా సాగింది. ఆమె ప్రదర్శించిన నాట్యం సభికులను ఎంతగానో అలరించింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ప్రముఖ నాట్య గురువు డాక్టర్ టోని ఆలోసియాస్ పియస్ మాట్లాడుతూ... మన దేశ సంస్కృతి సంప్రదాయాలు ప్రపంచానికే తలమానికమని అన్నారు. ఈ కార్యక్రమంలో నాట్యగురువు రూపేష్ కేసి, రాజేశ్వరి అరవింద్, సునీత పాత్రి తదితరులు పాల్గొన్నారు. అనంతరం అనుపమ శ్రీ రమణిని ఘనంగా సత్కరించారు.

చాతుర్మాస్య దీక్ష ప్రారంభం

కాచిగూడ: మద్వాచార్య సత్యాత్మతీర్థ స్వాములు ఆదివారం కాచిగూడలోని ఉత్తరాధి మఠంలో చాతుర్మాస్య దీక్ష తీసుకున్నారు. మొదట సీతారాములకు పూజలు చేసి ఆ తర్వాత స్వామివారు దీక్షను ప్రారంభించారు. ఈ దీక్ష 52 రోజుల పాటు కొనసాగుతోంది. మహిళా మోర్చా రాష్ట్ర మాజీ అధ్యక్షురాలు, పార్టీ జాతీయ కౌన్సిల్ సభ్యురాలు కె.గీతామూర్తి, ఉత్తరాధి మఠాధిపతి జయతీర్థ ఆచార్యులు, అమిత్ ఆచార్య, భారతీ రమణ, తదితరులు పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు.

గొప్ప సామాజిక స్పృహ కలిగిన వ్యక్తి 'స్వేచ్ఛ'



స్వేచ్ఛ సంస్మరణ సభలో నివాళులర్పిస్తున్న డాక్టర్ చెరుకు సుధాకర్ , అల్లం నారాయణ తదితరులు

సుందరయ్య విజ్ఞాన కేంద్రం: గొప్ప సామాజిక స్పృహ కలిగిన వ్యక్తి 'స్వేచ్ఛ'అని, సామాజిక కార్యకర్తగా.. తెలంగాణ మలిదశ ఉద్యమకారిణిగా ముందుకు సాగిన దిశాలి స్వేచ్ఛ అని పలువురు వక్తలు అన్నారు. ఆదివారం సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో స్నేహితులు, బంధుమిత్రుల ఆధ్వర్యంలో జర్నలిస్ట్, కవయిత్రి స్వేచ్ఛ యాదిలో సంస్మరణ సభ జరిగింది. ఈ సందర్భంగా స్వేచ్ఛ రాసిన మట్టి పూల గాలి పుస్తకాన్ని, స్వేచ్ఛపై రచించిన పాలపుంత పుస్తకాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా తెలంగాణ ఉద్యమకారుడు డాక్టర్ చెరుకు సుధాకర్ మాట్లాడుతూ.... కవులందరు మట్టి వాసన గురించే రచనలు చేస్తున్నారని మనుషుల వాసన గురించి కూడా రచనలు చేయవల్సిన అవసరం ఉందన్నారు. ఒక మనిషి చనిపోతే సామాజిక మాధ్యమాలలో రకరకాలుగా చర్చించుకోవడం మంచి సంప్రదాయం కాదన్నారు. మానవత విలువలు ఎక్కడ కూడా కనిపించడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రెస్ అకాడమీ మాజీ చైర్మన్ అల్లం నారాయణ మాట్లాడుతూ... స్వేచ్ఛ మంచి పాత్రికేయురాలుగా రాణించిందని ప్రసంసించారు. ఆమె మరణం పట్ల మీడియా బాధ్యతా రాహిత్యంగా వ్యవహరించిందని అన్నారు. స్వేచ్ఛ చిత్రపటానికి పూలమాలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ప్రొఫెసర్ సూరేపల్లి సుజాత, కుప్పిలి పద్మ, ప్రొఫెసర్ చెన్న బసవయ్య, జూపాక సుభద్ర , ఏకే ప్రభాకర్, స్వేచ్ఛ తల్లిదండ్రులు శంకర్, శ్రీదేవి, నరసన్న, సంధ్య, విమలక్క, ప్రసాద మూర్తి తదితరులు పాల్గొని ప్రసంగించారు.

'కాంగ్రెస్ ప్రభుత్వం కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతోంది'



కవాడిగూడ: మాజీ మంత్రి కేటీఆర్‌పై అబద్ధపు వార్తలను ప్రసారం చేస్తూ వ్యక్తిత్వ హననానికి పాల్పడుతున్న ఓ చానల్‌ను ప్రశ్నించినందుకు బీఆర్ఎస్వీ నాయకులపై అక్రమ కేసులను పెడుతూ... కాంగ్రెస్ ప్రభుత్వం కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతోందని జీహెచ్ఎంసీ స్టాడింగ్ కౌన్సిల్ మాజీ మెంబర్ రాంనగర్ మాజీ కార్పొరేటర్ వి. శ్రీనివాసరెడ్డి ఆరోపించారు. ఆదివారం బీఆర్ఎస్వీ నాయకులు కల్వ నితీష్‌కుమార్ జైలు నుంచి విడుదలై ఇంటికి వచ్చిన సందర్భంగా శ్రీనివాస్‌రెడ్డి దోమలగూడలోని వారి నివాసానికి వెళ్లి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... మీడియా సంస్థలు సమాజానికి ఉపయోగపడే వార్తలను ప్రసారం చేయాలి తప్ప వ్యక్తిగత అంశాలను ప్రచారం చేయకూడదని అన్నారు. అబద్ధపు హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వాన్ని హామీలపై నిలదీస్తే అక్రమ కేసులతో వేధిస్తున్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస సీనియర్ నాయకులు కల్వగోపి, సిరిగిరి శ్యామ్‌కుమార్‌తో పాటు స్థానిక బిఆర్ఎస్ నేతలు పాల్గొన్నారు.

మంత్రి సీతక్కకు సన్మానం



మంత్రి సీతక్కను సన్మానిస్తున్న జీహెచ్ఎంసీ సీఎంఓహెచ్ డాక్టర్ కె. పద్మజ

నల్లకుంట: జీహెచ్ఎంసీ మెడికల్ అండ్ హెల్త్ అడిషనల్ డైరెక్టర్, చీఫ్ మెడికల్ ఆఫీసర్ ఆఫ్ హెల్త్ (సీఎంఓహెచ్) డాక్టర్ కె. పద్మజ ఆదివారం సాయంత్రం రాష్ట్ర పంచాయితీరాజ్, గ్రామీణాభివృద్ధి, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి సీతక్కను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మంత్రిని శాలువాతో సన్మానించి బోనాల శుభాకాంక్షలు తెలియజేశారు. మంత్రిని కలిసిన వారిలో జీహెచ్ఎంసీ మెడికల్ అధికారులు ఉన్నారు.

రైలులో ల్యాప్‌టాప్‌ల చోరీ

కాచిగూడ: రెండు వేర్వేరు సంఘటనల్లో ఇద్దరు సాఫ్ట్‌వేర్ ఇంజనీర్ల ల్యాప్‌టాప్‌లు చోరీకి గురయ్యాయి. ఈ సంఘటన కాచిగూడ రైల్వే పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. రైల్వే ఇన్‌స్పెక్టర్ ఆర్. ఎల్లప్పల తెలిపిన వివరాల ప్రకారం... వాల్తేరుకు చెందిన సాఫ్ట్‌వేర్ ఇంజనీర్ గౌరీమంగ మానస హఫీజ్‌పేటలో నివాసం ఉంటుంది. ఆమె శనివారం విశాఖ – మహబూబ్‌నగర్ ఎక్స్‌ప్రెస్ రైలులో కాచిగూడకు వస్తుంది. ఆదివారం ఉదయం రైలు సీతాఫల్‌మండి స్టేషన్‌కు వచ్చాక చూసుకునే సరికి ల్యాప్‌టాఫ్ బ్యాగు కనబడలేదు. నగరంలోని హయత్‌నగర్‌కు చెందిన మరో సాఫ్ట్‌వేర్ ఇంజనీర్ నవీన్ అదే రైలులో వస్తున్నాడు. కాచిగూడకు వచ్చాక చూసుకునే సరికి బ్యాగులోని ల్యాప్‌టాఫ్ కనబడలేదు. బాధితుల ఫిర్యాదు మేరకు కాచిగూడ రైల్వే పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

ట్యాంక్‌బండ్ తెలంగాణ ప్రముఖుల విగ్రహాలేవి.?



సమావేశంలో మాట్లాడుతున్న పాశం యాదగిరి

సుందరయ్య విజ్ఞాన కేంద్రం: ట్యాంక్‌బండ్ మీద ఉన్న విగ్రహాలన్నీ ఆంధ్రులవేనని, తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత కూడా వాటికే ప్రాధాన్యత ఇస్తున్నారని సీనియర్ పాత్రికేయుడు పాశం యాదగిరి అన్నారు. ఆదివారం సాయంత్రం సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో తెలంగాణ పరిరక్షణ వేదిక ఆధ్వర్యంలో 'ఇంకెన్నాళ్లు ఆంధ్రులకు జాగా, మాకెందుకు మీ విగ్రహాలు'అనే అంశంపై రౌండ్‌టేబుల్ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా పాశం యాదగిరి మాట్లాడుతూ.. గద్దర్ విగ్రహాన్ని పెడదామంటే ప్రభుత్వం, అధికారులు సహకరించడం లేదని అన్నారు. తెలంగాణకు ప్రతిక అయిన మహనీయుల విగ్రహాలను కూడా ట్యాంక్‌బండ్ మీద పెట్టకుంటే ఎలా అని ప్రశ్నించారు. సమావేశంలో తెలంగాణ పరిరక్షణ వేదిక అధ్యక్షుడు అంజయ్య, డాక్టర్ పసునూరి రవీందర్, డాక్టర్ జిలుకర శ్రీనివాస్ తదితరులు పాల్గొని ప్రసంగించారు.

అవయవ దానం చేసే వారిని గౌరవంగా చూడాలి



సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో జీవన దానం పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న జస్టిస్ రాధారాణి

సుందరయ్య విజ్ఞాన కేంద్రం: అవయవ దానం చేసే వారిని, వారి కుటుంబాలని గౌరవంగా చూసుకోవాలని అప్పుడే వారికి అవయవ దానం చేసిన సంతృప్తి కలుగుతుందని హైకోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ జి.రాధారాణి అన్నారు. ఆదివారం సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో అమ్మ ఐ ఆర్గానిక్, బాడీ డోనేషన్ ప్రమోటర్స్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో పి. సుబ్బరాజు రచించిన జీవన దానం పుస్తకాన్ని జస్టిస్ రాధారాణి ఆవిష్కరించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ..... తమ కుటుంబంలో కూడా అవయవ దానం చేసామని చెప్తు అవయవ దానాలు తీసుకునేటప్పుడు మృతదేహాన్ని వారి కుటుంబ సభ్యులను హస్పిటల్ వారు ఇతరులు గౌరవంగా చూస్తే వారిలో సంతృప్తి కలుగుతుందని ఇతరులు కూడా డోనేట్ చేయడానికి అవకాశం ఉంటుందన్నారు. అవయవ దానం ఇతరుల ప్రాణాన్ని కాపాడుతుందని ఇదోక గొప్ప సామాజిక స్పృహ అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్గనైజేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు గంజి ఈశ్వర లింగం, గౌరవ అధ్యక్షులు గుట్ట జ్యోష్న, మంతేన వరలక్ష్మీ , హైకోర్టు అడ్వకేట్ సిఎల్ఎన్ గాంధీ, ఏవి మూర్తి, కృష్ణ చంద్, డాక్టర్ మురళి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.